RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 03 సంచిక 497 ఆదివారం 20 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## హైకోర్టు సీజేగా ప్రమాణస్వీకారం

రాజ్‌భవన్‌లో జస్టిస్ ఏకే సింగ్ తో ప్రమాణస్వీకారం చేయించిన గవర్నర్



## పదేళ్లు నేనే సీఎం

**అని ఎలా చెబుతారు?**

సీఎం వ్యాఖ్యలపై ఆసక్తికరంగా స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



# కవితకు వాస్తు కష్టాలు



రాజకీయ ప్రతిబంధకాలకు జ్యోతిష్య నివారణా?

ఎమ్మెల్సీ కవిత నివాసంలో వాస్తు మార్పులు

జరుగుతున్న పరిణామాలకు వాస్తు దోషమే కారణమా?

ఇంటి గోడ తొలగింపు, ప్రధాన ద్వారం మార్పు

అదృష్టం తిరిగొస్తుందా?

> “ఇల్లు కట్టడం, వాస్తు మార్పులు చేసుకోవడం అనేది భారతీయులకు బలమైన నమ్మకం. వాస్తు బాగుంటేనే మంచి జరుగుతుందని, చేపట్టిన పనుల్లో విజయం లభిస్తుందని చాలామంది విశ్వసిస్తుంటారు. ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మారిన ఎమ్మెల్సీ కవిత కూడా ఈ నమ్మకాన్నే ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తోంది. తన రాజకీయ జీవితంలో ఎదురవుతున్న వరుస కష్టాలకు వాస్తు దోషాలే కారణమని భావిస్తున్న ఆమె, తన నివాసంలో గణనీయమైన వాస్తు మార్పులు చేయిస్తున్నారు.”

**హైదరాబాద్, జూలై 19:** గతంలో ఎంపీగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లోని గాంధీనగర్‌లో ఒక అపార్ట్‌మెంట్‌లో నివసించిన కవితకు, 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో సరైన నివాసం లేదు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన తర్వాత, బంజారాహిల్స్‌లోని నందినగర్‌లో సొంత ఇంటిని నిర్మించుకున్నారు. అయితే, ఆ ఇంట్లోకి అడుగుపెట్టినప్పటి నుంచి ఆమెకు దురదృష్టం వెంటాడుతోందని, వరుస ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రచారం జరుగుతోంది. దాదాపు రెండు సంవత్సరాలు ఎంతో ఇష్టంగా కట్టించుకున్న ఆ ఇంట్లోకి గృహప్రవేశం చేసిన తర్వాతే కవితకు కష్టాలు మొదలయ్యాయని ఆమె అనుచరులు చెబుతుంటారు.

**ఈడీ, సీబీఐ కేసుల సుడిగుండం.. పార్టీలో ప్రాధాన్యత కోల్పోవడం:** కవిత నందినగర్‌లోని తన ఇంట్లో ఉన్న సమయంలోనే ఈడీ కేసులు, సీబీఐ కేసుల సుడిగుండంలో చిక్కుకున్నారు. ఈడీ అధికారులు ఆమెను అరెస్టు చేసి ఢిల్లీకి తీసుకెళ్లారు. దాదాపు ఆరు నెలల పాటు జైలు జీవితం గడిపి తిరిగి అదే ఇంటికి వచ్చారు. జైలు నుంచి వచ్చిన తర్వాత

మిగతా 2లో

# బీజేపీలో ముసలం

లోకల్ ఎన్నికల టికెట్ల రగడ

కరీంనగర్ కౌంటర్ అటాక్‌తో కల్లోలం!

కొడకా...బికేర్ ఫుల్ అంటూ బండి సంజయ్‌పై ఈటెల రాజేందర్ ఫైర్!



**హైదరాబాద్, జూలై 19,** : తెలంగాణలో అధికారంలోకి రావాలని కలలు కంటున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో ఇప్పుడు అంతర్గత కుమ్ములాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మరియు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మధ్య నెలకొన్న వివాదం రోజురోజుకు ముదురుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈటెల వర్గానికి టికెట్లు ఇవ్వబోనంటూ బండి సంజయ్ పరోక్షంగా చేసిన హెచ్చరికలపై ఈటెల రాజేందర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శామీర్‌పేటలోని తన నివాసంలో ముఖ్య నేతలతో సుదీర్ఘంగా సమావేశమైన ఈటెల, బండి సంజయ్ వ్యాఖ్యలపై తీవ్ర చర్చ జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, బండి సంజయ్‌పై వ్యక్తిగత దూషణలకు దిగారు. “స్ట్రెయిట్ ఫైట్ చేస్తా, నీలాగా స్ట్రీట్ ఫైట్ చేయను” అని బండి సంజయ్‌ను ఉద్దేశించి ఈటెల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

**“వాడెవడో సైకోనా, శాడిస్టా?”:** బీజేపీలోని అంతర్గత శక్తులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈటెల రాజేందర్, “మేం ధీరునితో కొట్లాడుతాం తప్ప... కుట్రగాళ్లతో కొట్లాడేటోళ్లం కాదు. ఈ కుట్రలను, కుతంత్రాలను చేసే వారి సంగతి తేల్చాల్సిన శక్తి

**ప్రధాని 42 దేశాలు తిరిగినా మణిపూర్‌కు ఎందుకు వెళ్లలేదు?**

**“గాంధీ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేసే కుట్ర”**

**కాంగ్రెస్ చీఫ్ ఖర్గే సంచలన విమర్శలు!**

## రాజ్యాంగంపై బీజేపీ ‘దాడి’

“ప్రధాని మోదీ ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించారు. కానీ, గత ఏడాదికి పైగా జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్‌ను సందర్శించడానికి మాత్రం ఆయనకు సమయం లేదా?” అని ఖర్గే నిలదీశారు.



## టెక్ దిగ్గజాలకు ఈడీ షాక్




ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో గూగుల్, మెటా! రూ.6,000 కోట్ల స్కాం

బిగ్ టెక్ సంస్థలకు సమన్లు, సెలబ్రిటీల అరెస్టులు, రాజకీయ ముడుపుల ఆరోపణలు

# హైదరాబాద్‌లో కుండపోత

**హైదరాబాద్‌లో భారీ వర్షం**

**వరదనీటితో నిండిపోయిన పైగా కాలనీ**

**హైదరాబాద్, సికింద్రాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం**

**ప్యాట్నీ నాలా నుంచి పైగా కాలనీలోకి ప్రవహిస్తున్న వరద నీరు**

**మేడ్చల్, వికారాబాద్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు**



**హైదరాబాద్:** హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం కురుసింది. శుక్రవారం కురిసిన కుంభవృష్టి నుంచి తేరుకోకముందే మధ్యాహ్నం నుంచి మళ్లీ పలు ప్రాంతాల్లో భారీ వాన ముంచెత్తింది. సికింద్రాబాద్, బొల్లారం, మారేడుపల్లి, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట్, సరూర్‌నగర్‌లో వర్షం పడుతోంది. అటు జూబ్లీహిల్స్, పంజాగుట్ట, బేగంపేట, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, యూసఫ్‌గూడ, చంపాపేట్, బోరబండ, లక్డీకపూల్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, చిక్కడపల్లి, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పురా, ప్రాంతాలను వర్షం ముంచెత్తింది. హైదరాబాద్ భారీ వర్షానికి

మిగతా 2లో

# ప్లాస్టిక్ కాలుష్యానికి చెక్

**పర్యావరణ పరిరక్షణకు ‘పొన్నం’ దారి**

**హుస్నాబాద్‌లో స్టీల్ బ్యాంక్ ఆవిష్కరణ!**

**276 మహిళా సంఘాలతో వినూత్న కార్యక్రమం**

**ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పిలుపు**

**ప్లాస్టిక్ రహిత నియోజకవర్గమే మంత్రి పొన్నం విజన్**



హుస్నాబాద్, జూలై 19: ప్లాస్టిక్... ఆధునిక జీవితంలో ఒక అనివార్య భాగమైపోయింది. ఆహార పదార్థాల ప్యాకేజింగ్ నుంచి నిత్యవసర వస్తువుల తయారీ వరకు ప్రతిచోటా దీని వాడకం విపరీతంగా పెరిగిపోయింది. అయితే, దీని వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, ముఖ్యంగా పర్యావరణంపై చూపుతున్న దుష్ప్రభావాలపై వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నా, పరిస్థితుల్లో పెద్దగా

మిగతా 2లో

## బీజేపీలో ముసలం

ప్రజలకు మాత్రమే ఉంటది. రేపటి గెలుపునకు సంకేతమిచ్చే అడ్డా శామీర్‌పేట అడ్డా. వాడెవడో సైకోనా, శాడిస్టా, మనిషా, పశువా. వాడు ఏ పార్టీలో ఉన్నాడు. వాడు ఎవని అండతో ధైర్యం చేస్తున్నడు. కొడుకా బీ కేర్ ఫుల్" అంటూ బండి సంజయ్‌ను ఉద్దేశించి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు."మేం శత్రువులతో కొట్లాడుతాం. కానీ కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకునే సంస్కృతి నా రక్తంలో లేదు కొడుకా. ఇవాళ ఎవడెవడు సోషల్ మీడియాలో పెడుతున్నారో, రెచ్చగొడుతున్నారో వారి వివరాలను పైకి పంపించే ప్రయత్నం చేస్తాను" అని ఈటెల రాజేందర్ తన ఆగ్రహాన్ని వెళ్లగక్కారు.

"నీ చరిత్ర ఏంటి? నా చరిత్ర తెలుసా?": కరీంనగర్ **రాజకీయాల్లో ఈటెల ఆధిపత్యం**బండి సంజయ్ రాజకీయ అనుభవాన్ని, చరిత్రను తక్కువ చేసి చూస్తూ ఈటెల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నీ శక్తి ఏంది? నీ యుక్తి ఏంది? నీ చరిత్ర ఏంది? మా చరిత్ర ఏందో తెలుసా? 2002లో వచ్చాడు ఆ జిల్లాకు (కరీంనగర్). నేను రెండు సార్లు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పని చేశాను. రెండుసార్లు జిల్లా మంత్రిగా పని చేశాను. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. ఒక్క హుజురాబాద్, కమలాపూర్‌కే పరిమితం కాదు బిడ్డా... కరీంనగర్ జిల్లా మొత్తం నా వెంబడి వచ్చేది. నా చరిత్ర నీకు చాలా తక్కువ తెలుసు కొడుకా" అని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు."మళ్లీ చెబుతున్నా... హుజురాబాద్ గడ్డ మీద రేపు ప్రతి ఊరిలో మన వార్డు మెంబర్, నా సర్పంచ్ ఉంటడు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేకి ఎన్ని ఓట్లు వచ్చాయో ఎంపీకి కూడా అన్ని ఓట్లు వేయించాను. ఈ విషయం ఆయన అంతరాత్మకు తెలుసు. 2014 వరకు ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలు కలిపే వచ్చాయి. 2019లో ఆనాడు నువ్వు కరీంనగర్ ఎంపీగా గెలిచినా హుజురాబాద్‌లో టీఆర్ఎస్ పార్టీకి 53 వేలు మెజారిటీ వచ్చింది" అని ఈటెల గుర్తుచేశారు. "కేసీఆర్, వైఎస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి లాంటి వాళ్లతో కొట్లాడినవాడిని... బండి సంజయ్ లాంటి వాడితో కొట్లాడితే నా పతార ఏం కావాలి" అంటూ ఈటెల రాజేందర్ తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. ఈటెల చేసిన ఈ సంచలన వ్యాఖ్యలు తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది. ఈ ఇద్దరు కీలక నేతల మధ్య పోరు రానున్న రోజుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో, బీజేపీ భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

## పదేళ్లు నేనే సీఎం అని ఎలా చెబుతారు?

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలపై తాజాగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. పదేళ్లు తానే సీఎం అని రేవంత్ చెప్పడం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకమని, జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాలతోనే ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు.కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా సీఎం ఎన్నిక ఉంటుందన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తే సహించబోమని కుండబద్దలుగొట్టారు. నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ ఇలాంటి వాటిని అనుమతించరని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో కుండపోత

పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. గచ్చిబౌలి, హైటెక్‌సిటీ, మాదాపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పలుచోట్ల వర్షపునీరు ప్రధాన రహదారులపై భారీగా నిలిచింది. రోడ్లపై నీరు నిలవడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కాప్రా పరిధిలోని మల్కారంలో అత్యధికంగా 9.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. అబ్దుల్లాపూర్? మెట్?లో 7.4సెంమీ, మేడ్చల్‌లో 7.1 సెంమీ వర్షం కురిసింది. సికింద్రాబాద్ ప్యాట్నీ నాలా నుంచి పైగా కాలనీలోకి వరద నీరు ప్రవహిస్తుంది. గంట నుంచి కురుస్తున్న వర్షానికి కాలనీలోకి భారీగా వరదనీరు చేరింది. వరద నీరు రాకుండా కంటోన్మెంట్ సిబ్బంది ఇసుక బస్తాలను అడ్డుగా వేశారు. అయినా ఇసుక బస్తాలను సైతం దాటి కాలనీలోకి నీరు ప్రవహిస్తుంది. దీంతో పైగా కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. రంగంలోకి దిగిన ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా, ట్రాఫిక్, కంటోన్మెంట్ సిబ్బంది స్థానికులనుసురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.ఇవాళ మధ్యాహ్నం 2.30 తర్వాత హైదరాబాద్‌లో ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందే హెచ్చరించింది. దీంతో అప్రమత్తమైన జీహెచ్ఎంసీ అధికారులు ఆయా ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అవసరమైతే జీహెచ్ఎంసీ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో నేడు, రేపు ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం సంచాలకులు నాగరత్న ప్రకటించారు. ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఇవాళ జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వివరించారు.

# కవితకు వాస్తు కష్టాలు

పార్టీ కార్యక్రమాల్లో తనకు స్థానం దక్కకపోవడంతో తీవ్ర నిరాశకు గురైన కవిత, తన తండ్రికి లేఖ కూడా రాశారు. ఆ తర్వాత నుంచి పార్టీ, కేటీఆర్, హరీష్ రావులను పరోక్షంగా విమర్శిస్తూ వస్తున్నారు.

అయితే, కవిత ఇన్ని విమర్శలు చేస్తున్నా, బీఆర్ఎస్ అగ్ర నాయకులతో పాటు అందరూ ఆమె వ్యాఖ్యలను తేలికగా తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే కవిత ఓ సిద్ధాంతి సూచనల మేరకు వాస్తు మార్పులకు శ్రీకారం చుట్టారు.

**శ్రావణ మాసంలో శుభఫలితాల కోసం!**

నెల రోజుల క్రితమే తన ఇంటి పక్కనే ప్రారంభించిన తెలంగాణ జాగృతి కార్యాలయంలో కూడా కవిత వాస్తు మార్పులు చేపట్టారు. ప్రధానంగా ఆమె ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి ముందు గోడను తొలగించారు. ఇటీవల పూజా కార్యక్రమాలతో మొదలుపెట్టిన జాగృతి కార్యాలయం ఎంట్రన్స్‌ను కూడా పక్కకు మార్చారు. ఇక ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంట్లోకి ప్రవేశించే ప్రధాన ద్వారాన్ని పక్కకు మారుస్తున్నారు. ఇప్పుడు వాయువ్య మూలలో ఉన్న ప్రధాన ద్వారాన్ని ఇంటి మధ్యలోకి మారుస్తున్నారు. పైన ఉన్న ఇల్లు సింహద్వారానికి ఎదురుగా, ఈ ప్రధాన ద్వారం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా, తన ఇంట్లో నుంచి జాగృతి కార్యాలయంలోకి వెళ్లడానికి కూడా ప్రత్యేక ద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆషాడ మాసం పూర్తయి, శ్రావణ మాసం వచ్చేలోపు ఈ వాస్తు మార్పులన్నీ పూర్తి చేయాలని ఎమ్మెల్సీ కవిత ఆదేశించారు. "ఇప్పుడు తనకు మంచి జరగడం లేదు, త్వరలో తనకు మంచి రోజులు రాబోతున్నాయి" అని ఎమ్మెల్సీ కవిత చెబుతున్నట్లు సమాచారం. ఇంటి వాస్తు బాగా లేకపోవడం వల్లే ఇబ్బందుల పాలవుతుందని కవిత అనుచరులు కూడా గట్టిగా నమ్ముతున్నారు. నిజంగా వాస్తు దోషమే కవితకు ఈ 'బ్యాడ్ డేస్'ను తీసుకొచ్చిందా? తాజా వాస్తు మార్పులతో మళ్లీ ఆమె ట్రాక్‌లోకి వస్తారా? వేచి చూడాలి.

# ప్లాస్టిక్ కాలుష్యానికి చెక్

మార్పు కనిపించడం లేదు. ముఖ్యంగా శుభకార్యాలు, ఇతర ఫంక్షన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విపరీతంగా వినియోగించి, పర్యావరణ కాలుష్యాన్ని రెట్టింపు చేస్తున్నారు.ఈ ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించే లక్ష్యంతో, పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఒక సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను తగ్గించి, స్టీల్ సామాగ్రి వాడకాన్ని తప్పనిసరి చేసేలా వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా, హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని 276 మహిళా సంఘాలకు 'స్టీల్ బ్యాంక్' నిర్వహణ బాధ్యతలను అప్పగించింది.ఇకపై ఈ నియోజకవర్గంలో జరిగే పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్ సామాగ్రిని వాడేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ 'స్టీల్ బ్యాంక్'లో టిఫిన్ ప్లేట్లు, లంచ్ ప్లేట్లు, వాటర్, టీ గ్లాసులు, కప్పులు, డిష్‌లు, బకెట్లు, చెంచాలు, వంటలకు అవసరమైన గిన్నెలు వంటి వివిధ రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయి. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా స్టీల్ వాడకాన్ని ప్రోత్సహించడమే ఈ బ్యాంకుల ముఖ్య ఉద్దేశ్యం.

**మంత్రి పొన్నం ప్రభాకర్ విజన్:** మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ద్వారా ప్రజా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజారోగ్యం దిశగా ఈ తరహా కార్యక్రమం చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు స్వాగతం పలికిన మంత్రి పొన్నం ప్రభాకర్, తమ ఆశయాలను వివరించారు. "హుస్నాబాద్ గ్రామీణ నియోజకవర్గంలో 160 గ్రామాలు ఉన్నాయి. 270 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ కిట్‌లు (500, 400, 300 వస్తువుల సెట్‌లు) పంపిణీ చేస్తున్నాం. ఈ జిల్లా ఆదర్శంగా నిలవాలి, నా నియోజకవర్గంలో ఎవరూ అనారోగ్యం బారిన పడకుండా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టాను" అని పేర్కొన్నారు."ఇప్పటికే 340 హోటళ్లలో 3400 స్టీల్ గ్లాసులు పంపిణీ చేశాం. అలాగే, 74 వేల రైస్ ప్లేట్లు నియోజకవర్గంలో పంపిణీ చేస్తున్నాం. హుస్నాబాద్‌ను ప్లాస్టిక్ రహితంగా మార్చడానికి అధికారులను భాగస్వామ్యం చేస్తూ, ప్లాస్టిక్ నిషేధించేలా ఈ స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాం. ప్లాస్టిక్‌ను దూరం పెడితే మీరు అనారోగ్యాలను దూరం పెట్టినట్టే. నన్ను ఆశీర్వదించి గెలిపించిన మీకు నేను అండగా ఉంటా. మట్టి పత్రాలను ప్రోత్సహించే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. ప్లాస్టిక్ వాడకం మంచిది కాదని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చూపించాలి" అని మంత్రి పొన్నం వివరించారు.

**'ప్లాస్టిక్ దూరం – ఆరోగ్యానికి దగ్గర** ప్లాస్టిక్‌ను దూరం పెట్టి ఆరోగ్యంగా జీవించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన పిలుపును స్థానికులు అభినందించారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు.మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్లాస్టిక్‌తో మనకు అనేక ఇబ్బందులు వస్తాయి. క్యాన్సర్‌తో పాటు ఇతర తీవ్రమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కరోనా తరువాత ఆరోగ్యం మీద చాలా అవగాహన వచ్చింది. ఒకేసారి 70 వేల మంది తినేలా ఈరోజు స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప విషయం. మనకంటే ముందు తరం వారు చాలా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకున్నారు, అందుకే వారు చాలా ఆరోగ్యంగా ఉండేవారు" అని గుర్తు చేశారు.

"ప్లాస్టిక్ వందల సంవత్సరాలు భూమిలో కలిసిపోదు. అది భూమిని, నీటిని కలుషితం చేస్తుంది. మురుగు నీరు వెళ్లకుండా అడ్డుకుంటుంది. మీ ఆకలి తన ఆకలి అనుకొని సేవ చేసే వ్యక్తి పొన్నం ప్రభాకర్. ఆయన తన నాన్న పేరు మీదుగా ఈ స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేయడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. ఇక నుండి ప్లాస్టిక్ ముట్టుకోము అని మహిళలు ప్రమాణం చేయాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను మన జీవితం నుండి దూరం చేయాలి" అని మంత్రి కొండా సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణలో ఒక మైలురాయిగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# రాజ్యాంగంపై బీజేపీ 'దాడి'

మైసూర్, జూలై 19: ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు, మణిపూర్‌లో అదుపు తప్పిన పరిస్థితులపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిప్పులు చెరిగారు. "ప్రధాని మోదీ ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించారు. కానీ, గత ఏడాదికి పైగా జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్‌ను సందర్శించడానికి మాత్రం ఆయనకు సమయం లేదా?" అని ఖర్గే నిలదీశారు. కర్ణాటకలోని మైసూరులో రూ. 2,500 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన అనంతరం ఆయన ఈ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

"రాజ్యాంగాన్ని హత్య చేశారు" అంటూ ఖర్గే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగాన్ని మార్చడానికి ఎంత ప్రయత్నించినా దేశ ప్రజలు దాన్ని ఎప్పటికీ అనుమతించరని ఆయన స్పష్టం చేశారు. "రాజ్యాంగం వల్లే మోదీ ఒకప్పుడు ముఖ్యమంత్రి అయ్యారు, ప్రస్తుతం ప్రధానమంత్రి అయ్యారు" అని గుర్తుచేస్తూ, రాజ్యాంగ ప్రాముఖ్యతను ఖర్గే ఈ సందర్భంగా నొక్కి చెప్పారు.

**రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్:**

మరోవైపు, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాపై ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) ఛార్జ్‌షీట్ దాఖలు చేయడంపైనా మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. వాద్రాతో పాటు గాంధీ కుటుంబానికి అపఖ్యాతి తెచ్చేందుకే ఈడీ ఈ ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. అయితే, వారు ఆశించిన ఫలితాలు దక్కవని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకునే ఈడీ ఇలా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. వాద్రాను వేధించడం సరైనది కాదని, ఆయన చేసిన మంచి పనులకు తమ మద్దతు ఉంటుందని ఖర్గే పేర్కొన్నారు.కాంగ్రెస్ 'ల్యాండ్ జిహాద్'కు పాల్పడుతుందంటూ బీజేపీ చేసిన ఆరోపణలపైనా ఖర్గే ఘాటుగా స్పందించారు. "అదేంటో నాకు తెలియదు" అని చెప్తూనే, ఒకవేళ తనకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలనుకుంటే స్వాగతిస్తానని తెలిపారు. వారు ఎప్పుడు చర్యలు తీసుకున్నా, తాను స్పందిస్తానని ఆయన సవాల్ విసిరారు.ప్రధాని విదేశీ పర్యటనలు, రాజ్యాంగ పరిరక్షణ, ఈడీ చర్యలు వంటి అంశాలపై ఖర్గే చేసిన వ్యాఖ్యలు రాబోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తాయో చూడాలి.

## టెక్ దిగ్గజాలకు ఈడీ షాక్:

హైదరాబాద్, జూలై 19, 2025: డిజిటల్ ప్రపంచాన్ని శాసిస్తున్న టెక్ దిగ్గజాలైన లిగూగుల్ మరియు మెటా లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నుండి ఊహించని షాక్ తగిలింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసుల దర్యాప్తులో భాగంగా ఈ రెండు కంపెనీలకు ఈడీ శనివారం సమన్లు జారీ చేసింది. జూలై 21న ఆయా కంపెనీల ప్రతినిధులు విచారణకు హాజరు కావాలని ఆదేశించడంతో, ఈడీ బెట్టింగ్ మాఫియాపై తన పట్టును మరింత బిగిస్తోంది.ఈడీ ఆరోపణల ప్రకారం, మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు, ఇతర ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న బెట్టింగ్ యాప్‌లను ఈ రెండు టెక్ దిగ్గజాలు తమ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రమోట్ చేశాయి. ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లకు సంబంధించిన ప్రకటనలు, వెబ్‌సైట్‌లకు గూగుల్, మెటా ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఈ చట్టవిరుద్ధ కార్యకలాపాలను ప్రోత్సహించాయని ఈడీ అభియోగాలు మోపింది.

**ఈడీ ఉచ్చులో 29 మంది ప్రముఖులు:**

**మహాదేవ్ బెట్టింగ్ యాప్, ఫెయిర్‌ప్లే స్కామ్‌లపై ఆరా**

ఇటీవలి కాలంలో ఈడీ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల విస్తృత నెట్‌వర్క్‌ను నిశితంగా పరిశీలిస్తూ వరుసగా చర్యలకు ఉపక్రమిస్తోంది. గత వారం, బెట్టింగ్ అప్లికేషన్‌లను ప్రోత్సహించారనే ఆరోపణలతో పలువురు ప్రముఖ నటులు, టెలివిజన్ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో సహా 29 మంది వ్యక్తులపై ఈడీ కేసులు నమోదు చేసింది.ఈ బెట్టింగ్ యాప్ కేసుల్లో మహాదేవ్ బెట్టింగ్ యాప్ స్కాం ఒక హై-ప్రొఫైల్ ఆర్థిక కుంభకోణంగా నిలుస్తోంది. దీని మొత్తం విలువ రూ.6,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే పలువురు బాలీవుడ్ ప్రముఖులను ఈడీ అధికారులు ప్రశ్నించారు. ఈ స్కాంలో రాజకీయ ముడుపులు అందాయని కూడా తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ యాప్ ప్రమోటర్ల నుంచి రూ. 500 కోట్లకు పైగా అందుకున్నారని ఈడీ ఆరోపించింది.


**ఐపీఎల్ అక్రమ ప్రసారాలు:**

**వయాకామ్ 18కి నష్టం, సెలబ్రిటీలకు చిక్కులు!**

మరో కీలక కేసు ఫెయిర్‌ప్లే ఐపీఎల్ బెట్టింగ్ యాప్కు సంబంధించినది. ఈ యాప్ ఐపీఎల్ మ్యాచ్‌లను చట్టవిరుద్ధంగా ప్రసారం చేయడమే కాకుండా, అనధికార ఆన్‌లైన్ బెట్టింగ్‌కు మార్గం సుగమం చేసింది. దీని వల్ల టోర్నమెంట్ అధికారిక ప్రసార సంస్థ అయిన వయాకామ్ 18కి గణనీయమైన ఆదాయ నష్టం వాటిల్లింది. ఈ దర్యాప్తులో, యాప్‌ను ప్రచారం చేసిన అనేక మంది ప్రముఖులను అధికారులు గుర్తించారు. గతంలో ఈ కేసుకు సంబంధించి అరెస్టులు, వందల కోట్ల విలువైన ఆస్తుల జప్తులు, పలువురు వ్యక్తులపై ఛార్జిషీట్‌లు దాఖలు చేసిన ఘటనలు జరిగాయి. గూగుల్, మెటా వంటి టెక్ దిగ్గజాలకు ఈడీ సమన్లు జారీ చేయడంతో, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల దర్యాప్తు కొత్త మలుపు తీసుకుంది. తమ ప్లాట్‌ఫామ్‌లలో అక్రమ బెట్టింగ్ ప్రకటనలను నియంత్రించడంలో టెక్ కంపెనీల బాధ్యతపై ఈ సమన్లు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ కేసుల్లో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది, ఇది టెక్ పరిశ్రమ, సెలబ్రిటీలు, రాజకీయ నాయకులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

## హైకోర్టు సీజేగా ప్రమాణస్వీకారం

**హైదరాబాద్:** రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ ( ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్‌భవన్‌లో ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌లుగా ఇప్పటి వరకు ఆరుగురు పనిచేశారు. త్రిపుర హైకోర్టు నుంచి బదిలీపై వచ్చిన జస్టిస్ ఏకే సింగ్ ఏడో చీఫ్ జస్టిస్. ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి హైకోర్టు న్యాయమూర్తులు,



శాసనమండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. కాగా, హైకోర్టులో మొత్తం జడ్జీల సంఖ్య 42 కాగా ప్రస్తుతం 26 మంది పనిచేస్తున్నారు. ఇద్దరు జడ్జీల బదిలీ.. ఒకరి చేరికతో ఆ సంఖ్య 25కు తగ్గింది.

# పాలు, గుడ్లు భం: చికు భం:

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస//ప్రజాప్రతినిధి:అంగన్వాడీ అధికారులు రికార్డులు పరిశీలిస్తున్నారు.ఏమేమి వస్తున్నాయో అధికారులుకు తెలుసు.ఎవరెవరికి ఏమి ఇవ్వాలో మాకు తెలుసు.సరుబుజ్జి: అనగనగా ఓ గోనుపాడు గ్రామం, అక్కడో అంగన్వాడీ కేంద్రం, పిల్లలు ఎక్కడ అంటే వెకిలి చూపులు...! ఇది గోనుపాడు అంగన్వాడీ పరిస్థితి. అంగన్వాడీ కార్యకర్త





కేవలం పిల్లలకు పాఠాలు చెప్పటం వరకే, పిల్లల బాగోగులు ఆయమ్మే చూసుకోవాలి. ఆయమ్మ కార్యాలయానికి మాపు పెడుతున్నారు, పిల్లలు ప్లేట్లు కడగటానికి అవస్థలు పడుతున్నారు, కేర్ టేకర్ గా పూర్తి బాధ్యత తీసుకోవలిసిన కార్యకర్త పట్టించుకోక పోవటం బాధ్యత రహిత్యానికి ఉదాహరణ. నేడు మండలంలో అంగన్వాడీ కి పిల్లల్ని పంపించాలనంటే తల్లితండ్రులు భయపడుతున్నారు. ఎందుకంటే ప్రభుత్వం నుండి వచ్చిన పౌష్టిక ఆహారం కార్యకర్తలు, సప్లయర్స్ చేతుల్లో పౌష్టికతను కోల్పోవడం మొదటి కారణం అయితే, కొందరి కార్యకర్తల బాధ్యతరహిత్యం రెండో కారణం. కొన్ని అంగన్వాడీలకు కుళ్ళిన, పగిలిన గుడ్లు వస్తున్నాయి. మరి కొన్ని అంగన్వాడీలు కార్యకర్తలు కేర్ తీసుకోక పోవటంతో తల్లితండ్రులు పిల్లల్ని అంగన్వాడీ కి పవంపించటం లేదు. కొందరి కార్యకర్తల బాధ్యతా రాహిత్యం పిల్లలకి తప్పనిసరిగా అందించవలిసిన పౌష్టిక ఆహారానికి దూరం చేస్తున్నాయి. ఇక గోనుపాడు విషయానికోస్తే పూర్తిగా విభిన్నం. ఎవరైనా సమస్య గూర్చి అడిగితే మీకెందుకు అంటు ఎదురుప్రశ్నలు. పిల్లలు ఏంటి ఇద్దరే వున్నారు...? రికార్డులో వున్నారు, ప్రస్తుతం అందుబాటులో లేరు. రికార్డులు చూపించగలరా...? చూపించం. ఎందుకంటే మా కెవ్వరు ఇంతవరకు రికార్డులు అడగలేదు... మేము ఎమ్ చెప్తే అదే రాసుకుంటారు. మీకెందుకు రికార్డల వివరాలు....? బహుశా ఆర్. టీ. ఐ 2005 చట్టం పరిధిలో వీరు ఉండరేమో...! వీరికి సమాచార చట్టం 2005 సెక్షన్ - 6 లో సబ్ సెక్షన్ లు క్లాజ్ లు వర్తించవేమో...! ఇది గోనుపాడు అంగన్వాడీ పరిస్థితి.

**-అంగన్వాడి కేంద్రలపై పర్యవేక్షణ కరువు...**

# సీఎం చంద్రబాబు కు ఘనస్వాగతం



ప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం : తిరుపతి పర్యటన సందర్భంగా ప్రత్యేక విమానంలో విజయవాడ నుండి రేణిగుంట విమానాశ్రయం కు చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. ఘన స్వాగతం పలికిన జిల్లా నేతలు వీరిలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి. తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. అధికారులు, తెలుగుదేశం నాయకులు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు. జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్లు. భారీగా కార్యకర్తలు ఉన్నారు.. అనంతరం రోడ్డు మార్గాన తూకివాకం ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ కు బయలుదేరి వెళ్లారు.. ఆయన వెంట పలువురు నాయకులు భారీ ఎత్తున కార్యకర్తలు. తరలి వెళ్లడం జరిగింది.

# దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం

హైదరాబాద్//మనప్రజాప్రతినిధి: దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఎండోమెంట్ అధికారులతో శ్రీ.కుడవెల్లి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధిపై సమీక్ష సమావేశం దుబ్బాక శాసనసభ్యులు గౌరవ.శ్రీ.కొత్త ప్రభాకర్ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ.శ్రీ.బక్కి వెంకటయ్య నిర్వహించారు ఈ సమీక్ష సమావేశంలో వారు ఎండోమెంట్ అధికారులతో మాట్లాడుతూ..కూడవల్లి దేవస్థానానికి గత ప్రభుత్వంలో మంజూరైనటువంటి సిజిఎఫ్ 50 లక్షల



రూపాయల నిధులతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారుఅలాగే ఈనెల 23వ తేదీన ఉదయం 10 గంటలకు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కూడావెల్లి దేవస్థానాన్ని మరియు దేవస్థాన పరిసర ప్రాంతాన్ని ఎండోమెంట్ అధికారులు ఓం ప్రకాష్, అసిస్టెంట్ కమిషనర్,ఎస్సీ స్థపతి,లింగం ఆలయ ఈవో తో కలిసి పనులను పరిశీలించి పూర్తి చేయించేందుకు పర్యటించనున్నారు ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు ఆదేశించారుఈ సమీక్ష సమావేశంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో పాటు ఎస్సీ ఓం ప్రకాష్ ,స్థపతి,లింగం ఇతర ఎండోమెంట్ అధికారులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రణం శ్రీనివాస్, భూంపల్లి ముదిరాజ్ సొసైటీ చైర్మన్ ఉడిది రాజు, రాచమల్లు వినోద్ కుమార్ ఇతరులు ఉన్నారు

# దుర్గ దేవి ఆశీర్వాదం పొందిన జగ్గారెడ్డి

సదాశివపేట జూలై 19//మనప్రజా ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఆషాడ మాసం పునస్కరించుకొని శ్రీ దుర్గా భవాని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా ప్రతి సంవత్సరం 140 కులాల వారిని కలుపుకొని నిర్వహిస్తారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి ప్రతి సంవత్సరం దుర్గ భవాని అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొంది అన్ని కులాల వారితో మమేకమై ఉత్సవ జాతర కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇట్టి తరుణంలో సదాశివపేట పట్టణ మరియు మండల ప్రజలు ఎంతో ఆనందదాయకంగా శ్రీ తూర్పు



జయప్రకాశ్ రెడ్డి గారితో కలిసి దుర్గా భవాని జాతర సంబరాలు జరుపుకుంటారు.ఈ యొక్క దుర్గా భవాని జాతర కార్యక్రమంలో భాగంగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి గారితో కలిసి శ్రీ దుర్గా భవాని జాతర వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా అనాది కాలం నుండి, పూర్వీకుల నుండి మహిమగల అమ్మగా పేరుపొందిన శ్రీ దుర్గా భవాని మాత భక్తుల కోరికలు తీర్చటం మరియు అమ్మను నమ్ముకున్న భక్తులను కాపాడుకోవడం, సుఖ సంతోషాలుగా ఉండే విధంగా చూడడం సదాశివపేట పట్టణ శ్రీ దుర్గా భవాని మాత ఆలయం యొక్క ప్రత్యేకత అని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ , మార్కెట్ కమిటీ చైర్మన్ సాడాకుల కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరు( చిరంజీవి), కోవూరి శంకర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ అరుణ్ కుమార్ , మాజీ కౌన్సిలర్ నాగరాజు గౌడ్. మాజీ కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం , మాజీ కౌన్సిలర్ గుండ్ల రవి, సదాశివపేట పట్టణ మరియు మండల నాయకులు సిద్ధన్న, రాములు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, మోట్లకుంట రవి, రాఘవేందర్, శ్రీకాంత్ గౌడ్, బిట్ల ప్రేమ్ కుమార్, తుకారం, ఎండి లతీఫ్, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయండి
# ఆగస్ట్ 3 చలో హైదరాబాద్

హుజూర్ నగర్:మనప్రజాప్రతినిధి: హుజూర్ నగర్ నియోజకవర్గ మండల ఆర్యవైశ్య ప్రముఖులతో సోమవారం కన్యకా పరమేశ్వరి సత్రం నందు వైశ్య రాజకీయ రణభేరి సన్నాహక సమావేశం జరిగింది. రానున్న రోజులలో రాజకీయంగా వైశ్యులు చైతన్యం కావాలని రాష్ట్రంలో వైశ్యులు వాటా ప్రకారం రావలసిన అన్నిటిని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు నెల మూడో తారీకు ఆదివారం హైదరాబాదులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక రణభేరి రథసారధి డాక్టర్ కాచం సత్యనారాయణ పిలుపునిచ్చారు. రాజకీయ రణభేరి పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు గారు హుజూర్నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు , గెల్లి విద్యాసాగర్, దాసా



నాగేశ్వరావు, గరిణే శ్రీధర్, వెంపటి మధు ,బచ్చు రామారావు, మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు , పేరూరి అశోక్ , పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాస్, వీరవెల్లి కొండలు , ఓరుగంటి నరసింహారావు, వరగాని నాగరాజు మేళ్లచెరువు ,నూనె నాగన్న , అనంత రాములు , శేఖరు , శ్రీనివాసు,గోపి చిరంజీవి, శ్రీను, శ్రీకాంత్, దయాకర్ అన్ని గ్రామాలనుండి అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

# మార్నింగ్ వాక్ లో
## వార్డు సమస్యలు పరిశీలించిన ఎమ్మెల్యేమట్టా

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జులై 19:ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక ద్వారకాపురీ కాలనీ లో శనివారం రోజు మార్నింగ్ వాక్ చేస్తూ రోడ్ నెంబర్ 5.6.7.8 లలో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు ప్రతి ఇంటికి వెళ్లి శానిటేషన్,రోడ్ , డ్రైనేజీ, ఇందిరమ్మ ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలసమస్యలు అడిగి పరిష్కరించూతూ అధికారులకు సూచనలు చేశారు ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు





మన ప్రజాప్రతినిధి దినపత్రిక
ఆదివారం జూలై 20 2025


# నాణ్యతకు మారుపేరు హైదరాబాద్ సువర్ణం జువెలర్స్

-వచ్చేసింది మన నల్లగొండకి సువర్ణం జువెలర్స్
-ఎగ్జిబిషన్లో వివిధ రకాల బంగారు ఆభరణాలు
-మన నల్లగొండ లో మేకింగ్ చార్జెస్ లేకుండా అమ్మకాలు -నాణ్యత గల బంగారు ఆభరణాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



నల్గొండ జిల్లా జూలై 19//మనప్రజాప్రతినిధి:నల్లగొండ పట్టణంలో సువర్ణం జువెలరీ హైదరాబాద్ షోరూం డైమండ్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్ జూలై 19 ,20 తేదీలలో ఎగ్జిబిషన్ కార్యక్రమం నల్గొండలో కొనసాగుతుంది. ఈ ఎగ్జిబిషన్లో వివిధ రకాల బంగారు ఆభరణాలు ప్రదర్శిస్తున్నారు మరియు అదే విధంగా విక్రయిస్తున్న కస్టమర్ లందరూ ఈ ఎగ్జిబిషన్ ని సందర్శించి డైమండ్ ఆభరణాలు చూడవచ్చని మరియు విక్రయించవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ నాణ్యతకు మారుపేరు సువర్ణం జువెలర్స్ వారు మన నల్లగొండ కి వచ్చి ఇక్కడ మేకింగ్ చార్జెస్ లేకుండా అమ్మకాలు జరపడం జరుగుతుంది. నాణ్యత గల బంగారు ఆభరణాలు కస్టమర్లు అందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. సువర్ణం జువెలర్స్ స్టోర్ మేనేజర్ కంతాల కార్తీక్ మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన ప్రముఖ జ్యువెలరీ రిటైలర్ సువర్ణం జువెలరీ మార్ట్ క్యాపిటల్ మార్కెట్లోకి వచ్చి గత ఐదు సంవత్సరాలుగా అమ్మకాలు జరపడం జరుగుతుంది అదేవిధంగా హైదరాబాద్లో రెండు బ్రాంచ్ లు కూడా అక్కడికి వచ్చి కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సువర్ణం జ్యువెలర్స్ స్టోర్ మేనేజర్ మార్కెటింగ్ మేనేజర్ బొడ్డు సాయికుమార్, అదేవిధంగా సువర్ణ జువెలరీస్ ఉద్యోగులు కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడ నీ మరణం మరువలేనిది

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డా నారాయణ రావు సంతాప సభలో పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరిడేపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో దొడ్డ నారాయణరావు సంతాప సభను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సాయుధ పోరాట యోధులు కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రాంత ఉద్యమ నిర్మాత కామ్రేడ్ దొడ్డ నారాయణరావు మరణం వామపక్షాలకు సీపీఐ కే కాకుండా ప్రజాస్వామ్య వాదులం దరికీ తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం నవాబులకు,నవాబు సైన్యానికి,రజాకార్లకు,దొరలకు,దేశ్ముకులకు వ్యతిరేకంగా,తుపాకీ పట్టుకొని పేద ప్రజల పక్షాన పోరాడిన యోధుడు ఆయన అని అన్నారు. ఆయన నాయకత్వంలో ఈ ప్రాంతంలో ఉన్న బేతవోలు,లింగగిరి జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి,దొరల అదీనం లో వున్న వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన ఘనత నారాయణరావు దని ఆయన అన్నారు. ఆయన 96 సంవత్సరాల వయసులో కూడా నవ యువకుడిలా ఉండి,పార్టీ నాయకత్వానికి ఎల్లప్పుడూ మార్గ నిర్దేశం చేస్తూ సూచనలు సలహాలు ఇస్తూ ఉండేవారని,ప్రతి పార్టీ కార్యక్రమం లో పాల్గొనేవారని,వారి లేని లోటు పూడ్చలేనిదని అన్నారు.వారి ఆశయ సాధనకు మనమంతా కంకణబద్దులం కావాలని ఈ సందర్బంగా పార్టీ కార్యకర్తలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సహాయ కార్యదర్శి పోటు పూర్ణచంద్రరావు, పోటు కృష్ణబాబు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకట్ రెడ్డి, మామిడి శీను, తిరగమల్ల కిరణ్, కట్ట అశోక్,బాలశౌరి, పగడాల శీను,సుందరయ్య, మట్టయ్య, పెద్దోజు అనిల్, రామచంద్రు, సాయిలు, నాగయ్య, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు



-నీ ఆశయాలను సాధిస్తాం

# మల్లూరు బ్రదర్స్ నుపరామర్శించిన సీపీఎం,సీఐటీయూ,టీడీపీ నేతలు.!



సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జులై 19:సత్తుపల్లి,జూలై19,మన ప్రజాప్రతినిధి న్యూస్: సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు మల్లూరు చంద్రశేఖర్,తెలుగుదేశం అనుబంధ తెలుగు యువత నియోజకవర్గ సీనియర్ నేత మల్లూరు మోహన్ ల తండ్రి వెంకట సత్యనారాయణ ఈ నెల 09 న అనారోగ్యంతో మరణించిన విషయం పాఠకులకు విదితమే.శనివారం వెంకట సత్యనారాయణ పెద్దకర్మ, ఇష్టబంతి సత్తుపల్లి పట్టణంలోని కాకర్లపల్లి వెళ్ళే రహదారిలో గల కర్మల భవనం లో బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లూరు బ్రదర్స్ ను సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్,సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు జాజిరి శ్రీనివాస్,మోరంపూడి పాండురంగారావు,డివిజన్ కమిటీ సభ్యులు అయినాల రామలింగేశ్వరరావు,కొలికపోగు సర్వేశ్వరరావు,గాయం తిరుపతిరావు,అర్వపల్లి జగన్మోహన్ రావు,సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు,రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు,తుమ్మా విష్ణు,వేంసూరు మండల నేతలు మోరంపూడి వెంకటేశ్వరరావు,డంకర శ్రీను,సాధు శరత్,బొందల యాకోబు,అరెంపుల మల్లయ్య,బూరుగు శ్రీదేవి,కావూరి భగత్ సింగ్ లు పరామర్శించారు.అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నేత కలపాల ఏసు,కోట వెంకటేశ్వరరావు,బోయఏసు,తెలుగుదేశంజిల్లా పార్లమెంటరీ కార్యదర్శి కేతినేనిహరీష్ చంద్ర,నేతలుబొంతు భాస్కరరావు,భీమిరెడ్డి మురళీరెడ్డి,పోట్రూ వెంకట రామారావు,తుమ్మలపల్లి రాజేశ్వరరావు,వినుకొండ రమేష్,తిమ్మిడి రాంబాబు,పలగాని రమ్య,రాచర్ల చందు,జినుగు విజయ్ దాసు,వేంసూరు మండల ఆర్యవైశ్య సంఘం నేతలు పసుమర్తి శ్రీను,కొణిజర్ల రాంబాబు,కొణిజర్ల వేం కోటేశ్వరరావు,పసుమర్తి సత్తిబాబు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ.వి.రమేష్, నియోజకవర్గ నేత భాస్కరని వీరంరాజు పాలకొల్లు శ్రీనివాస్, సతీష్,మిత్రా తదితరులు పరామర్శించారు.ముందుగా ఏం.వి.ఎస్.ఎన్.చిత్ర పటానికి పూలమాల పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# ప్రోటోకాల్ రగడ

మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్ నియోజకవర్గంలో ఈరోజు సెట్విన్ కార్యాలయం లో సర్టిఫికెట్ ల పంపిణి కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకపోవడం అనేది పూర్తిగా అధికారుల వైఫల్యానికి ప్రతీక, ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మానిక్ రావు గారి ఫోటో పెట్టకపోవడం చాలా బాధాకరం,ప్రజలచే రెండవసారి అఖండ మెజారిటీ తో ఎన్నుకోబడిన స్థానిక ముద్దు బిడ్డ ఎమ్మెల్యే మాణిక్ రావు గారి ఫోటో లేకపోవడం అనేది ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ కి తగిన గుణపాఠం వచ్చే ఎన్నికల్లో ప్రజలే నేర్పుతారు. కాబట్టి స్థానిక అధికార పార్టీ నాయకుల అధిపత్యామ్ అధికారులపై కొనసాగుతుందనుకోవడంలో ఎలాంటి సందేహం లేదని, ఇప్పుడు మీరు రేపు ఇంకొకరు రాజ్యం ఎలుతారు కాబట్టి ఇలాంటి చర్యలు మీకు తగవని , కనీసం అధికారులు కూడా గౌరవించకపోవడం చాలా బాధాకరం కాబట్టి సంబంధిత అధికార గణం వెంటనే క్షమాపణ తెలపాలని , దీనిపై తప్పకుండా స్పందించి సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ పక్షాన నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మచ్చేందర్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, జహీరాబాద్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాతోడ్, మాజీ సర్పంచ్ లు జగదీష్, విజయ్,నాయకులు వహీద్,ఆనందం,ఇస్మాయిల్, వెంకట్, నర్సింహా రెడ్డి,శంకర్ పటేల్,దీపక్ అప్పి, నిజామ్,గణేష్,చంద్రయ్య,వెంకట్ సాగర్, రాతోడ్ భీమ్ రావు నాయక్, మోహన్ రాతోడ్,దశ్రత, లావణ్ సందీప్, మధు, సంతోష్ సాగార్, ప్రవీణ్ మేస్సి, ఇంజి, మోహన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# సత్తుపల్లి విశ్వశాంతి లో బోనాలు వేడుకలు

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జులై 19 : బోనం అనగా భోజనం అని అర్థం. దేవునికి సమర్పించే నైవేద్యంగా దీనిని భావిస్తారు. తెలంగాణ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాలు పండుగను శనివారం విశ్వశాంతి ప్లే స్కూల్ లో నిర్వహించారు.బోనాలు కుండలను పసుపు, కుంకుమ, వేప రెమ్మలతో అలంకరించారు. పూజలు అనంతరం విద్యార్థులు పోతురాజు, పోలేరమ్మ, మారెమ్మ, అంకాలమ్మ వేషధారణలో నెత్తిన బోనాలు పెట్టుకుని , వేప రెమ్మలు చేతపట్టి బోనాల పాటలకు లయబద్ధంగా నృత్యాలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






# నూతనరేషన్ కార్డుల పంపిణీ చేసిన చైర్మన్

మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి: తేదీ19 7 2025 శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను శనివారం నాడు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలకు కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో నూతన రేషన్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ప్రారంభించారని అని చెప్పారు గతంలో ఏ ప్రభుత్వం మంజూరు చేయు విధంగా తమ ప్రభుత్వం రేషన్ కార్డుల తో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ షేక్ జాన్ మమ్మద్ ఎండి ఆఫీజ్మోహన్ యాదగిరితో పాటు పలువురు పాల్గొన్నారు



# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం,చేర్యాల మండల కేంద్రంలోని రాంపూర్ గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సభ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల అనుసారం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలో పూర్తిస్థాయిలో తీసుకువెళ్లే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉంది అలానే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా నిరుపేదలకు అందరికీ ఇల్లులు వచ్చాయని అలానే రెండు వందల యూనిట్ల కరెంటు ప్రతి ఇంటికి ఇవ్వడం జరిగింది అలానే గత పది ఏళ్లలో రేషన్ కార్డులు ఇవ్వని కెసిఆర్ ప్రభుత్వం నేడు రేవంత్ సర్కార్ అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల వలన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి,ఎంపీటీసీ, సర్పంచ్,కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు మంజ మల్లేశం,మండల పరిశీలకులు రంగు శివశంకర్,ఏం సి డైరెక్టర్ భాను,బండారు కనకయ్య,సన్నీ,గ్రామ శాఖ అధ్యక్షులు రంగు తిరుపతి గౌడ్,గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇరవై ఐదు న చేర్యాల బంద్

## -చేర్యాల డివిజన్ ఏర్పాటుకై ఇరవై ఐదు న జరిగే బంద్ ను జయప్రదం చేయండి
## -జేపీసీ సమావేశంలో మద్దూరు ప్రజలకు పిలుపు



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం మద్దూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన చేర్యాల రెవెన్యూ డివిజన్ సమావేశంలో చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ఈనెల ఇరవై ఐదు న జరిగే మండల కేంద్రాల బంద్ ను విజయవంతం చేయాలని అన్నారు నియోజకవర్గ కేంద్రంగా, తాలూకాగా ఉండి నేడు పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయి చిన్న మండలంగా కుదించబడి ఈ ప్రాంతం కుక్కలు చింపిన ఇస్తారు లాగా మారిందన్నారు. చేర్యాలకు పూర్వవైభవం తీసుకురావాలని గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు, దీక్షలు చేపట్టినా గత ప్రభుత్వం ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. నాటి టీపీసీసీ అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ ఎన్నికల సభలో చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. చేర్యాల ప్రాంతం విద్య, వైద్య, వ్యాపార రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈనెల ఇరవై ఐదు న ఉదయం ఆరు గంటల నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు జరిగే నాలుగు మండల కేంద్రాల బంద్ కు రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందే బీరయ్య,బుట్టి సత్యనారాయణ, బస్వగళ్ల సిద్ధయ్య,ఈరి భూమయ్య,జంగిలి యాదగిరి,గడిపే రవి, షౌకత్,ఇంతియాజ్,ఆసీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూల్లో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర




శ్రీకాకుళం జిల్లాఆమదాలవలస //ప్రజాప్రతినిధి :సరుబుజ్జి మండలంలోని గోనోపాడు జడ్పి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముందుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి అనంతరం విద్యార్థులచే, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దామోదరావు ఆధ్వర్యంలో జరగగా, ఉపాధ్యాయ సిబ్బంది లక్షణరావు సుదర్శన్ రావు ఛాయాదేవి అమరావతి మధుసూదన్ గిరిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వాణీనికేతన్ హైస్కూల్ లో ఘనంగా బోనాల సంబరాలు



మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 19 జులై :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్లో బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో శనివారం ఏర్పాటుచేసిన బోనాల కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థులు బోనాలు ఎత్తుకొని పాఠశాల నుండి బస్టాండ్ మీదుగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అబ్బురపరిచాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, సునంద, రేఖ, కళ్యాణి, రేణుక, లావణ్య, మహాలక్ష్మి, జలజ, మౌనిక,రేణుక, శాంత, పద్మ, సునీత, శామీమా లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పి

సంగారెడ్డి జిల్లా జూలై 19 (మనప్రజాప్రతినిధి) : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వార్షిక తనిఖీలలో శనివారం నాడు సంగారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ పట్టణ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది పరేడ్‌ను పర్యావేక్షించి, స్టేషన్ ఆవరణ పరిసరాలను పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్ ను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తిస్తూ.. ప్రతి రికార్డును ఆన్లైన్ నందు అప్డేట్ చేయాలని, వర్టికల్ వారిగా రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల యొక్క వివరాలను పొందుపరచాలన్నారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అందుబాటులోనికి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి ఆదేశించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 -5 పెండింగ్ లేకుండా చూడాలని, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, లాంగ్ పెండిగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సైబర్ నేరాల గురించి, వివిధ స్కూల్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహానాల తనిఖీ నిర్వహించాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాని, అదేవిధంగా డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని, సూచించారు. స్టేషన్ పరిధిలో గల రౌడీ, సస్పెక్ట్, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి రికార్డులలో నమోదు చేసుకోవాలని సుచించారు. సిబ్బందికి డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా నైన ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నన్ను కలవోచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటనెన్స్ బాగుందని ఇన్స్పెక్టర్ రమేష్ మరియు సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీలలో ఎస్పి గారి వెంబడి సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, డిసిఅర్బి ఇన్స్పెక్టర్ రమేష్, సిసి విజయ్ పవార్ ఉన్నారు.



-జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్

# కేంద్ర హూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిధులతో బోర్ వెల్



మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 19 జులై :ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామం లోని ఎల్లమ్మ ఆలయం వద్ద కేంద్ర హూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ నిధులతో రూ. 2 లక్షలు మంజూరు చేశారు అని బీజేపీ మానకొండూరు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి తెలియజేశారు. గౌడ సంఘం సభ్యులు కేంద్ర హూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కలిసి మా గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో బోర్ వెల్ వేయించాలి కోరగా వెంటనే స్పందించి బోర్ వెల్ వేయించినందుకు గౌడ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక
ఆదివారం జూలై 20 2025


# మెకానిక్ కుటుంబానికి చేయూత యూనియన్ సభ్యులు



మనప్రజా ప్రతినిధి//హుజూర్ నగర్:ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తున్న రెబ్బ కృష్ణం గత వారం హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు. శనివారం ఆటోమొబైల్స్ మెకానికల్ యూనియన్ నాయకులు మృతి చెందిన కృష్ణ కుటుంబానికి చేయూతని అందించేందుకు ముందుకు వచ్చారు. మెకానిక్ కృష్ణ కూతురు పేరిట యూనియన్ తరపున రూ. 50,000 భవిష్యత్ అవసరాల కోసం ఫిక్స్ డిపాజిట్ చేసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ కు సంబంధించిన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్నట్టు తెలిపారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుడిపాటి అనిల్ కుమార్, ఉపేందర్, వెంకన్న, రాంబాబు, లక్ష్మీనారాయణ, నరేష్, నరసింహ రావు, శ్రీను, రాము, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాండ్ మేళం టీం తరపున ఆర్థిక సహాయం

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:హుజూర్ నగర్ లోని తిలక్ నగర్ 15 వ వార్డు కి చెందిన కొమ్ము బాలరాజు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బ్యాండ్ మేస్త్రి బాల రాజ్ చనిపోయారు వారి అకాల మరణం మమ్మలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.అతని మరణం తీరని లోటు.పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి దశదినకర్మకు హుజుర్ నగర్ నియోజకవర్గ బ్యాండ్ మేళం టీం తరపున వారి కుటుంబాన్ని పరామర్శింశించి మా వంతుగా వారి కుటుంబానికి బాలరాజు దశ దిన కార్యక్రమానికి ఆర్థిక సహాయం గా 5000 రూపాయలు 50కేజీల బియ్యం వారి కి ఇవ్వడం జరిగింది అదేవిధంగా.బ్యాండ్ మేళం టీం వారి వంతుగా రాజా 25 కేజీల బియ్యం,రంగా 25 కేజీల బియ్యం ఇచ్చారు ఈ కార్యక్రమంలో దగ్గుపాటి బాబురావు కోలపూడి యోహాను గురవయ్య శ్రీను.అంజి.కుడితేట్టి నాగార్జున. నర్సింహారావు,కనయ్య.వీరభద్రం.నాగులమిరా నజీర్,గంటెల సుజనా ఆశ వర్కర్,ఏసు కోలపూడి డేవిడ్, కమల, కొమ్ము మధు, మౌనిక,అఖిల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# దేశంలోనే అత్యున్నత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా స్విమ్స్...

ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు.స్విమ్స్ అభివృద్ధికి మల్టీ నేషనల్ కంపెనీలు ముందుకు రావాలి.తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు స్విమ్స్ ను స్వర్గీయ ఎన్ టి రామారావు ప్రారంభించారని, స్విమ్స్ దేశంలో అత్యుత్తమ వైద్య సేవా సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు చెప్పారు. ఇందుకోసం టీటీడీ అవసరమైన సదుపాయాలు కల్పిస్తుందని, ఏడాదికి రూ.140 కోట్లు అందిస్తూ, ఆసుపత్రి అభివృద్ధికి విశేష కృషి చేస్తోందని చెప్పారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ సిమ్స్ కు 22 కోట్లు విలువ చేసి ఆధ్యాత్మిక వైద్య పరికరాలను విరాళంగా అందజేసింది. అత్యాధునిక ఎం.ఆర్.ఐ, సిటీ స్కానర్ లను టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ తదితరులు ప్రారంభించారు. అనంతరం టీటీడీ చైర్మన్ మీడియాతో మాట్లాడారు. పేదలకు మంచి వైద్యం అందించాలన్న సంకల్పంతో 1993 వ సంవత్సరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్విమ్స్ హాస్పిటల్ ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తాము బాధ్యతలు చేపట్టిన తర్వాత సిమ్స్ అభివృద్ధిపై టిటిడి పూర్వపు ఈవో ఐవి సుబ్బారావు అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశామని ఆ కమిటీ నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని ఆయన అనుమతితో సిమ్స్ లో అవసరమైన వైద్యులు, వైద్య సిబ్బంది నియామకం, అదేవిధంగా అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు, వసతుల కల్పనకు టిటిడి కృషి చేస్తుందని తెలియజేశారు.. ఇప్పటికే స్విమ్స్ అభివృద్ధి కోసం ఏటా 140 కోట్లు అందిస్తున్నామని సిమ్స్ తరపున అడిగిన ప్రతిదీ సమకూరుస్తున్నామని వివరించారు. పేద ప్రజలకు అతి తక్కువ ధరకే మెరుగైన వైద్య సేవలను అందించడానికి కృషి చేస్తున్నామన్నారు.తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద మనసుతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 22 కోట్లు విలువ చేసే వైద్య పరికరాలను స్విమ్స్ హాస్పిటల్ కు అందించడం గర్వంగా ఉందన్నారు. ఐఓసీని ఆదర్శంగా తీసుకుని మరిన్ని మల్టీ నేషనల్ కంపెనీలు స్విమ్స్ అభివృద్ధికి ముందుకు వస్తాయన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వైద్యం కోసం పేద ప్రజలు స్విమ్స్ హాస్పిటల్ కు వస్తున్నారని వారందరికీ ఇక్కడ వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తూ స్విమ్స్ హాస్పిటల్ పేరు ప్రఖ్యాతలను మరింత పెంచుతున్నారని కొనియాడారు. టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు అధ్యక్షతన పాలకమండలలో స్విమ్స్ హాస్పిటల్ భివృద్ధిపై చర్చించి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు...ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ బి ఆర్ నాయుడు ను, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి కుమార్ ను ఇతర వైద్యులను ఐఓసిఎల్ మార్కెటింగ్ హెడ్ సతీష్ సన్మానించారు. అదేవిధంగా స్విమ్స్ డైరెక్టర్ స్విమ్స్ నుంచి ఐఓసీ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెచ్ ఆర్) ముకేష్ రాజన్, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి, నరసింహులు ఐఓసీఎల్ ప్రతినిధులు దత్తాత్రేయ, బద్రినాథ్, ఇతర ప్రముఖులు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.








# విద్యార్థి తల్లిదండ్రులు బడికి తాళాలు వేసిముళ్ళ కంచె ఏర్పాటు

ప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం :మా ఊరి విద్యార్థులు మా ఊరి బడులోనే కొనసాగించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు బడికి తాళాలు వేసి ముళ్ళ కంచెను ఏర్పాటు చేసిన ఘటన ఏర్పేడు మండలంలోని పల్లాం పేట దళితవాడలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే బడుల విలీనం అంటూ పల్లంపేట దళితవాడ ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతులు విద్యార్థులను పల్లం దళితవాడ పాఠశాలలో విలీనం చేస్తున్నారని కిలోమీటర్ల మేర భద్రత లేని రోడ్లమీద పిల్లల్ని పంపలేమని గత నెల 25న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పేడు వెంకటగిరి ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు.దీంతో ఉన్నతాధికారులు స్పందించి ఆందోళనలు తీవ్రంగా ఉన్నచోట మినహాయిస్తామని హామీ ఇచ్చారు. అప్పటినుండి పల్లంపేట బడికే విద్యార్థులు వెళుతుండడం జరిగింది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారుల మొండి వైఖరితో విద్యార్థులకు హాజరు, మధ్యాహ్న భోజనం అందజేయడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం ఉదయం బడికి తాళాలు వేసి, ముళ్ళ కంచును ఏర్పాటు చేయడం జరిగింది. మా ఊరి బడికే మా పిల్లల పోతారని బయట బడికి పోరని నినాదాలు చేయడం జరిగింది. విద్యాశాఖ అధికారుల మొండి వైఖరి నశించి విద్యార్థులకు హాజరు, మధ్యాహ్న భోజనం అందజేస్తేనే బడిని పునః ప్రారంభిస్తామని చెబుతున్నారు.







# సాయి కృప స్కూల్ లో ఘనంగా బోనాలు

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :దుద్దెడ సాయి కృప విద్యాలయంలో బోనాల సంబరాలను పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించారు. బోనాల సంబరాలను పుస్కరించుకొని విద్యార్థిని ,విద్యార్థులు ఆచార సంప్రదాయాలతో బోనాలను తయారు చేసి శివ సత్తుల వేషధారణ , పోతరాజు విన్యాసాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు కాసేపు నృత్య ప్రదర్శన లు చేస్తూ విద్యార్థులకు ఆనందాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వనజ, ఉపాధ్యాయులు పంజా రమేష్ తో పాటు సిబ్బంది ఆకుల ప్రదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్

మనప్రజాప్రతినిధి//చేగుంట జులై 19 :మసాయిపెట్ మండల పరిదిలోని పోతన్ పల్లి గ్రామం ఉన్న ఉన్నత ప్రభుత్వ పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ , ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , పాఠశాలను ఉపాధ్యాయులు,చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారి పై,ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులచే, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి,విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేయాలని,,ప్రైవేట్ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# గరిడేపల్లి మండలంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం

(గరిడేపల్లి జూలై 19 ప్రజాప్రతినిధి న్యూస్ ): గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం 817 పనులు చేయించడం జరిగింది, ఇట్టి పనులకు బి8,38,88,056/–, మెటీరియల్ అమౌంటు 55,51,777 రూపాయలు మొత్తం ఖర్చు 8,94,39,833/– 2024 - 25 సంవత్సరానికి గాను ఖర్చు చేయడం జరిగింది. ఇట్టి ఖర్చులకు సామాజిక తనిఖీ బృందంచే అన్ని గ్రామాలలో 05జూలై2025 నుండి 18జూలై 2025 వరకు నిర్వహించడం జరిగింది. ప్రజా వేదిక కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరిగింది. ఉపాధిహామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ డిప్యూటీ సీఈఓ శిరీష,




మండల ప్రత్యేక అధికారి శ్యాం ప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, మండల పంచాయతీ అధికారి ఇబ్రహీం, సీనియర్ అసిస్టెంట్ పద్మ నాభం,అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆశ రాణి, ఏపీవో సురేష్, ఈసీ సుజాత,టెక్నికల్ అసిస్టెంట్లు, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్చకుల సమస్యలపై సీఎం కు వివరిస్తున్న తుడా చైర్మన్..

ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి విమానాశ్రయంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టిటిడిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అర్చకుల సమస్యలను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివరించారు. ముఖ్యమంత్రి అర్చకులు చేత వినతి పత్రం అందజేయించారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ అర్చకుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి అర్చకులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# అమరుడా నీ మరణం మరువలేనిది

-నీ ఆశయాలను సాధిస్తాం
-తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డా నారాయణ రావు సంతాప సభలోలి
-పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



(గరిడేపల్లి జూలై 19 ప్రజాప్రతినిధి న్యూస్) :తెలంగాణ సాయుధ పోరాట యోధులు కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రాంత ఉద్యమ నిర్మాత కామ్రేడ్ దొడ్డ నారాయణరావు గారి మరణం వామపక్షాలకు సీపీఐ కే కాకుండా ప్రజాస్వామ్య వాదులం దరికీ తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు. ఈరోజు గరిడేపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో దొడ్డ నారాయణరావు గారి సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం నవాబులకు, నవాబు సైన్యానికి, రజాకార్లకు, దొరలకు, దేశ్ముకులకు వ్యతిరేకంగా, తుపాకీ పట్టుకొని పేద ప్రజల పక్షాన పోరాడిన యోధుడు ఆయన అని అన్నారు. ఆయన నాయకత్వంలో ఈ ప్రాంతంలో ఉన్న బేతవోలు, లింగగిరి జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి, దొరల అదీనం లో వున్న వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన ఘనత నారాయణరావు గారిదని ఆయన అన్నారు. ఆయన 96 సంవత్సరాల వయసులో కూడా నవ యువకుడిలా ఉండి, పార్టీ నాయకత్వానికి ఎల్లప్పుడూ మార్గ నిర్దేశం చేస్తూ సూచనలు సలహాలు ఇస్తూ ఉండేవారని,ప్రతి పార్టీ కార్యక్రమం లో పాల్గొనేవారని, వారి లేని లోటు పూడ్చలేనిదని అన్నారు.వారి ఆశయ సాధనకు మనమంతా కంకణబద్దులం కావాలని ఈ సందర్బంగా పార్టీ కార్యకర్తలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సహాయ కార్యదర్శి పోటు పూర్ణచంద్రరావు, పోటు కృష్ణబాబు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకట్ రెడ్డి, మామిడి శీను, తిరగమల్ల కిరణ్, కట్ట అశోక్,బాలశౌరి, పగడాల శీను,సుందరయ్య, మట్టయ్య, పెద్దోజు అనిల్, రామచంద్రు, సాయిలు, నాగయ్య, యల్లయ్య తదితరులు

# చెరువును తలపిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు......

ప్రజాప్రతినిధి //ఏర్పేడు మండలం :అంధకారంలో నివసిస్తున్న గ్రామస్తులు ఇది చెరువా లేక ఆర్ అండ్ బి రోడ్డు అర్థం కావట్లేదుసమస్యకు పరిష్కారం చూపించండి అంటూ గ్రామస్తుల ఆవేదన ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామపంచాయతీలో రైస్ మిల్లు వీధి. కడ వీధి రెండు వీధులు గత నాలుగు రోజులుగా పెద్ద వాగును తలపిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు కానీ ఏ అధికారి ఏ నాయకుడు సమస్య పట్ల కన్నెత్తి చూసిన పాపాన పోలేదు ఆర్ అండ్ బి రోడ్డు రెండు సంవత్సరాల క్రితం ఎంపీ ఆదేశాల మేరకు వేయించడం జరిగింది ఈ రోడ్డుకు లక్షలు వేచించి డ్రైనేజీ కూడా కట్టించారు కానీ అది ఎక్కడుందో కూడా గ్రామస్తులకు తెలియని పరిస్థితి అధికారులు దాని గుర్తించి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు ఇక్కడ చిన్న పిల్లలు వృద్దులు నానావస్థలు పడుతున్నారు ఇండ్లలో నుంచి బయట రావాలంటే చాలా ఇబ్బందులుగా



ఉన్నవి కానీ అధికారులు ఎవ్వరు దీని గురించి పట్టించుకోరు ఈ సమస్య పట్ల ఎన్నిసార్లు పేపర్ స్టేట్మెంట్ వేసిన అధికారులకు చెప్పిన దీని గురించి పట్టించుకున్న పాపాన పోలేదు ఇకనైనా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆ రెండు వీధుల ప్రజలు విన్నవించుకుంటున్నారు.

# పేదల అభివృద్ధి సంక్షేమమే బిజెపి లక్ష్యం మెదక్ ఎంపీ రఘునందన్

మనప్రజాప్రతినిధి//కొండపాక: శనివారం కుకునూరుపల్లి మండల లంలోని పలువురు కాంగ్రెస్, భారాస పార్టీల కార్యకర్తలు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సమక్షంలో భాజపాలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల అభివృద్ధి సంక్షేమమే భాజపా లక్ష్యమని భాజపా 14 కోట్ల కార్యకర్తలతో అతిపెద్ద పార్టీగా ఉందని అన్నారు. భాజపా పేదలకు మరుగుదొడ్లు, గ్రామాల్లో సిసి రోడ్లు వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి గ్రామాలు పట్టణాలను అభివృద్ధి చేస్తుందని అన్నారు. దేశంలో వివిధ రంగాల్లో రాణించిన గొప్ప వారికి పద్మ పురస్కారాలు ఇచ్చి గౌరవించింది భాజాపనేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, భారాసలు చేసింది ఏమీ లేదని భవిష్యత్ భాజాపదేనని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో



భాజాపా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బాజాపలో చేరిన పలువురికి స్వాగతం తెలుపుతూ పార్టీలో కొత్త పాత భేదం లేకుండా అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, మండల అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కొప్పునూరి వీరేశం, సత్యం, లింగం తదితరులు ఉన్నారు.

# సాగుభూమి పట్టాలు,ఇంటి స్థలం పట్టాలు మంజూరు చేయాల

**చెంచుగూడెంలో చెంచులకు సాగు భూమి , ఇంటి స్థలం పట్టాలు వెంటనే మంజూరు చేయాలి.**
**జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ లింగాల నాగరాజు డిమాండ్...**


ఆత్మకూరు జూలై 19//మనప్రజాప్రతినిధి):పిచ్చెరువు చెంచుగూడెం చెంచులకు వెంటనే సాగుభూమి పట్టాలు ఇంటి స్థలం పట్టాలు మంజూరు చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి గారికి చెంచులతో కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా లింగాల నాగరాజు మాట్లాడుతూ పెచెరువు గూడెంలో 2006 కంటే ముందు వీరి అవ్వ తాతల తల్లిదండ్రులు సాగుచేసిన భూమి మరియు నివాస స్థలములు ఉన్న వారికి భూమి సాగు చేసే రైతులకు 60 కుటుంబాల వారికి ఒక్కొక్కరికి మూడు ఎకరాల చొప్పున సుమారు 180ఎకరాల భూమి ఉన్నదని ఆ భూమికి భూమి యాజమాన్యం హక్కు కల్పించకుండా ఐటిడి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఐటీడీఏ అధికారులు పట్టాలు మంజూరు చేయనందున అటవీ శాఖ వారు ఉన్న భూములను సాగు చేయకుండా ఆటంకం చేస్తున్నారని ఆయన అన్నారు.వెంటనే ఐటిఐ అధికారులు నిర్లక్ష్యం వీడి భూమికి భూ యాజమాన్య హక్కు కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఉన్నదని అలాగే 32 కుటుంబాల వారికి ఇంటి స్థలం ఉన్న ఆ స్థలానికి అటవీకి హక్కు చట్టం 2006 ఆధారంగా నివాసపు హక్కు పత్రం వెంటనే మంజూరు చేయాలని లేదంటే చెంచు గిరిజనులను ఏకం చేసి ఐటీడీఏ అధికారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వేల్పుల విజయ్ ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ప్రసాద్ సుబ్బన్న నాగరాజు పెచ్చేరువు చెంచులు నాగరాజు పులిచెర్ల




నాగరాజు పులిచెర్ల రాముడు చంద్రకళ మూయమ్మ అంకమ్మ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు

# మాండ్ర శివానందరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

నందికొట్కూరు జూలై 19 ( మనప్రజా ప్రతినిధి):నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి , మాండ్ర శివానందరెడ్డి వారికి అల్లూరు గ్రామం నందు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాండ్ర శివానందరెడ్డి వారి ముఖ్య అనుచరులు మరియు నందికొట్కూరు సోషల్ మీడియా ఇంచార్జెస్ బిజ్జారాపు. ప్రవీణ్ కుమార్ , పటాన్ షైన్ బాషా పాములపాడు టీడీపీ యువ నాయకుడు , సోషల్ మీడియా నందికొట్కూర్ ఇంచార్జ్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల కోసమే తపించే మనిషి ప్రజాభ్యుదయమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మహర్షి. నవనందికొట్కూరు సాధనకై, నడుము కట్టిన మహా ఋషి దేవ దేవుడి సాక్షిగా. మరవబోదు నందికొట్కూరు నీ కృషి... రైతుల ఆకలి దీర్చే అక్షయపాత్ర తానన్న నమ్మకం సకల రైతుల పాలిట



**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సోషల్ మీడియా ఇంచార్జెస్ ప్రవీణ్, పటాన్. షైన్ భాష.**

దాహాన్ని తీర్చిన అపర భగీరథుడు నందికొట్కూరు నియోజకవర్గ రైతుల కు వెన్నెముకగ నిలిచిన రైతు బాంధవుడు మాండ్ర శివానందరెడ్డి వారు అన్నారు. అంతేకాకుండా పటాన్ షైన్ బాషా మాట్లాడుతూ,ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని. మా శివానందరెడ్డి సార్ వారి ఆయురారోగ్యాలతో, దేవుడు దయ, ఎల్లప్పుడూ సుఖ సంతోషాలు వారి కుటుంబాలకు దేవుని దయ కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పేదల పాలిట దైవంగా కొలిచే మా దేవుడు మాండ్ర. శివానందరెడ్డి అన్నారు. ఇలాంటి నాయకుడు జన్మ దిన వేడుకలు మళ్ళీ మళ్ళీ జరుపుకోవాలి.అని బిచ్చారపు. ప్రవీణ్ కుమార్ కొనియాడారు.

# శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన

ప్రజాప్రతినిధి//శ్రీ కాళహస్తి నియోజకవర్గం : మహారాష్ట్ర పార్లమెంట్ సభ్యులు శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన మహారాష్ట్ర పార్లమెంట్ సభ్యులు మరియు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం కుమారుడు శ్రీకాంత్ షిండే కి దర్శన ఏర్పాట్లు చేసి దర్శనం అనంతరం కలంకారీ శాలువతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలను అందించిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి... ఈ సందర్భంగా పెద్ద ఎత్తున శ్రీకాళహస్తి తెలుగుదేశం నాయకులు భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు... తదనంతరం శ్రీకాంత్ షిండే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.



# ఉమ్రా యాత్రికుని కి సన్మానం ఎనుముల తిరుపతి రెడ్డి

మద్దూరు జూలై 19 (మన ప్రజా ప్రతినిధి) :నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ పరిధి రేణివట్ల గ్రామానికి చెందిన ఎండి అశ్వక్ పవిత్రమైన ఉమ్రాకు వెళ్తున్న సందర్భంగా మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం హైదరాబాద్ లో ఎనుముల తిరుపతి రెడ్డి నివాసంలో ఉమ్రా యాత్రికుని కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గూళ్ళ నర్సింలు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, రేణివట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి యాసీన్, ఎండి మహమూద్, ఎండి రఫీక్. ఎండి కథల్, హుసేని,పాల్గొన్నారు.




# టీఎస్ జేఏ సూర్యాపేట నియోజకవర్గ కోశాధికారిగా చందుపట్ల శ్రీకాంత్ నియామకం

(సూర్యాపేట జూలై 18 ప్రజాప్రతినిధి న్యూస్) :తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ సూర్యాపేట నియోజకవర్గ కోశాధికారిగా చందుపట్ల శ్రీకాంత్ ను నియమించారు.సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్ ల చేతుల మీదుగా అసోసియేషన్ కార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యపేట పట్టణ అధ్యక్షుడు కొమ్మ గాని సైదులు గౌడ్ ఆత్మకూర్ (ఎస్) మండల అధ్యక్షుడు కొండ రవి పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు వీరబాబు చివ్వెంల మండల అధ్యక్షుడు కుంచం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# భూ భారతి సమస్యలపై నేరుగా కార్యాలయంలో సంప్రదించండి

మనప్రజాప్రతినిధి//చేగుంట, జులై 19 :–చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ చేగుంట మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో రైతులు భూభారతి చట్టం 2025, భూ భారతి రూల్స్ 2025 లోని( సెక్షన్ 4 (03), సెక్షన్ 8, కింద, భూభారతిలో సమస్యలపై ఆర్జీలు పెట్టుకున్న వ్యక్తులు, వారికి రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందిన తొమ్మిది రోజుల లోపల, తమ దగ్గర ఉన్న ఆధారాలతో సహా, అఫిడవిట్, ను జత చేస్తూ, పట్టా చేయు విషయం పైన గాని, పట్టా చేయుటకు అభ్యంతరము తెలుపుతూ, ఇతర ఏ రకమైన అభ్యంతరములు ఉన్నచో, రాతపూర్వకంగా రెవెన్యూ డివిజనల్ అధికారి, కార్యాలయంలో అందజేయవలసిందిగా తెలిపారు, నోటీసులు అందిన ఎవరైనా అర్జీదారులు, పై విషయంపై స్పందించలేని ఎడల తమ దగ్గర అందుబాటులో ఉన్న రికార్డులను


తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము : తూప్రాన్
నోటీసు నెం. B / 1622 / 2025
తేదీ: 19.07.2025
నోటీసు
(సెక్షన్ 4(03), సెక్షన్ 8 (03), సెక్షన్ 8(08))
విషయము: భూ భారతి చట్టము, 2025 మరియు భూ భారతి రూల్స్ 2025 - రెవెన్యూ సదస్సులు-2025 – చేగుంట మండలము, గ్రామం రెడ్డిపల్లి
నిర్దేశము: భూ భారతి చట్టం, 2025 - రెవెన్యూ సదస్సు నిర్వహించిన తేది: .07.2025

| క్రమ సంఖ్య | ధరఖాస్తుదారుని పేరు | తండ్రి/భర్త | గ్రామ శివారులోని సర్వే నెం | విస్తీర్ణము | రిమార్క్స్ |
| --- | --- | --- | --- | --- | --- |
| 1) | [illegible] (అర్జీదారు) | [illegible] | 424/E | 0-36 | [illegible] |
| 2) | [illegible] | [illegible] | | | |

Sd/-
రెవెన్యూ డివిజనల్ అధికారి,
తూప్రాన్

నోట్: అర్జీదారులు ఏ పైరవికారులను కానీ, మధ్యవర్తులను కానీ సంప్రదించకుండా, తమరే నేరుగా రెవిన్యూ అధికారులను సంప్రదించగలరు. మరియు ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దని ,చేయొద్దని తెలియజేయనైనది.




అనుసరించి చట్టంలోని నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అర్జీదారులు భూ సమస్యలపై, పైరవికారులను, మధ్యవర్తులను, సంప్రదించకుండా, ఎలాంటి ప్రలోభాలకు, లోను కాకుండా రెవెన్యూ కార్యాలయంలో అధికారులను సంప్రదించవలసిందిగా, అవసరమైతే నేరుగా చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ ను సంప్రదించగలరని

# ఘనంగా శ్రీ మహంకాళి అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు

మనప్రజాప్రతినిది//చేగుంట జూలై 19 :చేగుంట మండల కేంద్రంలోని శ్రీ మహంకాళి మాత,దేవాలయ ఆషాడ మాస బోనాల జాతర, ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, ఉత్సవాల్లో భాగంగా నేడు గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనము, హెూమము, పూర్ణహుతి, తో పాటు స్థానిక హనుమాన్ దేవాలయం నుండి 108 కలశములచే,ఊరేగింపుగా శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయం వరకు వచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉసికె శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి నుండి ఈ నెల 22వ తేదీ వరకు దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, చేగుంట ప్రజలే కాకుండా ,వివిధ మండలాల, గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి కృపకు, పాత్రులు కావాలని తెలిపారు, ఆదివారం అమ్మవారికి బోనాల ఊరేగింపు ఉంటుందని,అదేవిధంగా సోమవారం ఫలహార బండి ఊరేగింపు చేయడం జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులై అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన కోరారు, అమ్మవారు కృపా, కటాక్షాలతో,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసే పాడిపంటలు బాగుండాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉసుకే శ్రీనివాస్ తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





# శ్రీ వైష్ణవ సేవా సంఘం సభ్యత నమోదు ప్రారంభం

## తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ శ్రీ పిచర్ల కృష్ణ

మనప్రజాప్రతినిధి//చేగుంట జూలై 19 : చేగుంట పట్టణ కేంద్రంలో శ్రీ వైష్ణవ సేవ సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ పిచర్ల కృష్ణ ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రీ వైష్ణవ సమాజం మైనార్టీలో పడిపోయిందని, ప్రభుత్వం ఆ దిశగా గమనిస్తూ, వైష్ణవులను మైనార్టీలో కలపాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు, నాచారం దేవస్థానం పాలకమండ సభ్యులు,బెల్లంకొండ జగన్నాథచార్యులు, వైద్య వాసుదేవచార్యులు, మరిగంటి ప్రసాదాచార్యులు, శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.



